అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 155 | శుక్రవారం 2 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-






## అనంత్ అంబానీ తెలుగు బిడ్డ..

# మనందరి ముద్దు బిడ్డ

### ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయంలో మార్పులకు నాంది

### సీఎం చంద్రబాబు వెల్లడి



**(అంకుశం, మదనపల్లె, అక్టోబర్ 2):**

ఇవాళ్టి నుంచి అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయ రంగంలో పెనుమార్పులకు నాంది పలుకుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా-- మదనపల్లెలో అంతర్జాతీయ ఉద్యాన కేంద్రం, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సీమ చరిత్రలో అక్టోబర్ 2, 2026 నిలిచిపోతుంది. రాయలసీమను రతనాల సీమగా చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. అన్నదాతకు ఉపయోగపడేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్. ఐఐవీలో మేనేజ్ మెంట్ లీడర్లు, ఐఐఖీ టెక్నాలజీ నిపుణులు తయారవుతారు. అనంత్ అంబానీ ఏ ప్రాజెక్ట్ చేపట్టినా జయప్రదం చేసేవరకూ వదిలిపెట్టరు. మోదీ సహకారంతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా - మిగతా2లో



# వార్షిక ఉద్యమంగా స్వచ్ఛథాన్

### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

### రన్‌లో పాల్గొన్న 23 రాష్ట్రాల నుండి 10,000 మంది



**(అంకుశం, విజయవాడ, అక్టోబర్ 2):**

పరిశుభ్రత, ఫిట్‌నెస్, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని ప్రోత్సహించడానికి ఒక నిరంతర వేదికను సష్టిస్తూ, స్వచ్ఛతాథాన్ వార్షిక కార్యక్రమంగా కొనసాగుతుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రకటించారు. అమరావతి రన్నర్స్ సహకారంతో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ విజయవాడలో శుక్రవారం ఉదయం 'హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్వచ్ఛథాన్ --2026' నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్‌లు అందించిన మద్దతుకు ఆయన అభినందనలు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర దార్శనికతపై మరింత అవగాహన కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పట్టాభిరామ్ ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛత వైపు ముందడుగు వేయాలంటూ గాంధీ చూపించిన స్వచ్ఛత మార్గంలో ఆయన జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత దివస్ నాడు స్వచ్ఛథాన్ కార్యక్రమాన్ని నిర్వహించటం ఇది రెండోసారని తెలిపారు. స్వచ్ఛథాన్ 1.1 దిగ్విజయంగా పూర్తి చేసుకుని రెండో - మిగతా2లో

# రైతుల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్



(అంకుశం, మదనపల్లె, అక్టోబర్ 2): రైతుల అవసరాలకు అనుగుణంగా ఆలోచన చేసి కేంద్రం వివిధ పథకాలు అమలు చేస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలో గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ అంకురార్పణ, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్వదేశీ--స్వరాజ్యం అన్న గాంధీజి, జై జవాన్-- జైకిసాన్ అన్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని రాయలసీమలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కతం అవుతోంది. రైతుల గురించి ఆ మహనీయులు ఆలోచన చేశారు. అటల్ బిహారీ వాజ్ పేయి లాంటి నేతలు బాటలు వేశారు. అదే కోవలో ప్రధాని మోదీ కూడా కిసాన్ సమ్మాన్ నిధి, ఎరువుల కొరత లేకుండా చూస్తున్నారు. యుద్ధ సంక్షోభం ఉన్నా ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. యూరియా బస్తా ధర అంతర్జాతీయంగా రూ.3వేలు ఖర్చు అవుతోంది. కానీ కేవలం రూ.3 వందలకే రైతులకు అందిస్తున్నాం. ప్రతీ బస్తాకూ కేంద్రం రూ.2700 సబ్సీడీని భరిస్తోంది. వాతావరణాన్ని తట్టుకునేలా కొత్త వంగడాలు కూడా తీసుకువచ్చాం. గోబర్ధన్ విధానం ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి చేసే వ్యవస్థను, పీఎం కుసుమ్ యోజన ద్వారా సోలార్ పంపుసెట్లు ఇస్తున్నాం. రైతులకు పంట నష్టం రాకుండా కిసాన్ ఇన్సూరెన్స్ స్కీమ్ కూడా ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు. ఆక్వా రైతులకు, పశువుల పెంపకానికి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పథకాలు అందిస్తున్నాం. ఏపీలోని పది జిల్లాలు ప్రపంచ ఉద్యాన కేంద్రంగా మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కషి చేస్తున్నాయి. నేను ఆంధ్రప్రదేశ్ కు కోడలిని, ఆడబిడ్డను కాదు. రాష్ట్రం గురించి నాకు ప్రేమ ఉంది. గుజరాత్ నుంచి వచ్చిన అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్ బిడ్డగా నన్ను స్వీకరించాలని వినయంగా కోరారు. సీఎం చంద్రబాబు కూడా ఆయన్ను ఏపీ బిడ్డగా వ్యవహరిస్తూ మాట్లాడారు నాకు చాలా అనందం వేసిందని ఆమె పేర్కొన్నారు.

# రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**(అంకుశం, మదనపల్లె, అక్టోబర్ 2):**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్పు చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెల్లడించారు. అన్నమయ్య జిల్లా-- మదనపల్లెలో అంతర్జాతీయ ఉద్యాన కేంద్రం, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గతంలో రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షన్‌కక్షల్లో పచ్చని చెట్లను సైతం నరికేసిన పరిస్థితి. ఇప్పటి వరకూ యాపిల్ అంటే కాశ్మీర్ అనే జ్ఞప్తికి వచ్చేది. అలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు రాయలసీమలోనూ యాపిల్స్ పండిస్తున్న రైతుల కషి, పట్టుదల అనిర్వచనీయం. రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. పల్లెపండుగ 3.0 ద్వారా పెద్ద ఎత్తున గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేపట్టాం. ప్రాజెక్టు జలధార ద్వారా జల సంరక్షణకు చర్యలు చేపట్టాం. రాయలసీమలో భూగర్భ జలాలు 3 మీటర్ల మేర సగటున పెరిగాయి. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఉద్యాన పంటల సాగుకు అనుకూలమైన వాతావరణ ఏర్పడింది. మామిడి, దానిమ్మ, అరటి, అవకాడో, స్వీట్ యాపిల్, బెర్రీస్ లాంటి వివిధ పంటలను సాగు చేసి ఎగుమతి చేసేలా ఈ కేంద్రం పనిచేస్తుంది. రూ.40 వేల కోట్ల ప్రభుత్వ వ్యయం, రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులతో 201 క్లస్టర్లలో ఈ ప్రణాళిక అమలు అవుతుంది. ఉమ్మడి ప్రకాశం, రాయలసీమలోని మొత్తం 10 జిల్లాల్లో ఉద్యాన హబ్ ను తయారు చేసేలా సాగునీరు, రహదారులు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పొలానికి నీరుండాలి, మార్కెట్ కు రోడ్డు ఉండాలి, ప్రాసెసింగ్ జరగాలి, అందుకే ఫుడ్ ప్రాసెసింగ్ సహా మార్కెట్ ఇంటెలిజెన్స్ పై రైతులకు సహకారం అందించేలా ఈ ప్రణాళిక రూపొందించిందని అన్నారు.

## ప్రపంచ సీనియర్ సిటిజన్ డే సందర్భంగా రామమోహనరావు దంపతులకు పురస్కారం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్02 :** 36వ ప్రపంచ సీనియర్ సిటిజన్ డే పురస్కరించుకొని రాజమండ్రి ఆర్యాపురం ఏ బి నాగేశ్వరరావు పార్క్ సీనియర్ సిటిజన్ డే కేర్ భవనము నందు శుక్రవారం ఉదయం ఘనంగా రెడ్డి రామమోహనరావు సర్వ లక్ష్మీ దంపతులకు సీనియర్ సిటిజన్ సంస్థ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు ఏ వై శ్రీనివాసు అసిస్టెంట్ డైరెక్టర్ కాకినాడ రాజమండ్రి అధ్యక్షులు అశోక్ కుమార్ జైన్ కార్యదర్శి మహంతి లక్ష్మణరావు చే జీవిత సాఫల్య పురస్కారం అందించారు. తొలుత గాంధీ మహాత్మా లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ.. ఈరోజుపురస్కారం అందుకుంటున్న సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి సతీమణి శ్రీమతి త్రివేణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ మహిళా నాయకురాలు శ్రీ మతి పాలగిరి వరలక్ష్మి రాయల్

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 2** ధర్మవరం బీజేపీ మహిళా నాయకురాలు శ్రీ మతి పాలగిరి వరలక్ష్మి రాయల్ శుక్రవారం ధర్మవరం విచ్చేసిన మంత్రి సతీ మణి శ్రీ మతి త్రివేణి జన్మదిన శుభ సందర్భంగా మంత్రి దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం మంత్రి సత్య కుమార్ చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు.



## మహాత్మా గాంధీ జయంతి సందర్బంగా కదిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఘన నివాళి

అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:2:మహాత్మగాంధీ జయంతి సందర్భంగా కదిరి జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి జనసేన పార్టీ కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశానికి బ్రిటిష్ వారి కబంధహస్తాల నుంచి స్వాతంత్రం రావడానికి ఆయన చేసిన కృషిని,సేవలను,ఆయన అనుసరించిన అహింసా మార్గాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రవీంద్ర, నాయకులు రవికుమార్,ఇర్ఫాన్, రాజేంద్రప్రసాద్, రామచంద్ర,పులగంపల్లి రాజ,చక్రవర్ధన్,రామ్మోహన్,అశోక్ కుమార్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మా గాంధీ జయంతి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిఎస్ మక్బుల్ అహ్మద్



**అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:2:** మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన కదిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బిఎస్.మక్బుల్ అహ్మద్. ఈ సందర్భంగా మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ అందించిన సేవలను,ఆయన నడిచిన సత్యం,అహింస మార్గాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు నిజం చేయాలి

**చేనేత టీడీపీ నాయకులు పల్లెం కృష్ణ**

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 2** మహాత్మా గాంధీజీ ఆశయాలు అందరూ నిజం చేయాలని ధర్మవరం 18 వార్డు టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన గాంధీ సర్కిల్ లో మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం త్యాగం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అన్నారు



## అండర్-17- హ్యాండ్ బాల్ జట్టుకు అక్స్ ఫర్డ్ గ్లోబుల్ కళాశాల విద్యార్థి ఎంపిక

**హ్యాండ్ బాల్ లో సత్తా చూపించిన డి.జోష్ కుమార్ నాయక్**




**అంకుశం న్యూస్,ముదిగుబ్బ,అక్టోబర్:2:** ముదిగు బ్బ మండలంలోని ఒడ్డు కింద తండా గ్రామానికి చెందిన డి.ఆంజనేయులు నాయక్ కుమారుడు డి.జోష్ కుమార్ నాయక్ ముదిగుబ్బ అండర్-17- హ్యాండ్ బాల్ జట్టుకు ఆక్స్ ఫర్డ్ గ్లోబల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న డి జోష్ కుమార్ నాయక్ ఎంపికయ్యాడు. ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్వహించిన ఎంపికల్లో ప్రతిభ కనబరిచి జట్టులో స్థానం సంపాదించాడు. డి. జోష్ కుమార్ నాయక్ ఎంపిక పట్ల కళాశాల యజమాన్యం అధ్యాపకులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నామని కళాశాల డైరెక్టర్లు వై. హరీష్,ఎ. రామ్మోహన్,ప్రిన్సిపల్ వై. సుధాకర్,వ్యాయామ ఉపాధ్యాయులు తెలియజేశారు. డి.జోష్ కుమార్ నాయక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సంపాదించాలని వారు ఆకాంక్షించారు.

## 12 లక్షల విలువైన 10 రిట్రోఫిటెడ్ త్రిచక్ర వాహనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ...




**అంకుశం న్యూస్, అనంతపురం, అక్టోబర్ :02** శింగనమల నియోజకవర్గంలో దివ్యాంగుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచితంగా రిట్రోఫిటెడ్ త్రిచక్ర వాహనాలను అందిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గానికి 10 త్రిచక్ర వాహనాలు కేటాయించగా, ఒక్కో వాహనం విలువ రూ. 1.20 లక్షలు కాగా, మొత్తం రూ. 12 లక్షల విలువైన వాహనాలను దివ్యాంగులకు ఉచితంగా అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. దివ్యాంగులు ఎవరికీ భారంగా కాకుండా ఆత్మవిశ్వాసంతో, గౌరవంగా, స్వయం ఆధారంగా జీవించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉద్యోగం, స్వయం ఉపాధి, విద్య, వైద్యం, వ్యాపారం వంటి అవసరాల కోసం దివ్యాంగులు స్వేచ్ఛగా ప్రయాణించేందుకు ఈ రిట్రోఫిటెడ్ త్రిచక్ర వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ వాహనాల ద్వారా దివ్యాంగుల చలనశీలత, స్వావలంబన, ఆత్మవిశ్వాసం మరియు ఆర్థిక సాధికారత పెంపొందుతాయని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పింఛన్లు, సహాయక ఉపకరణాలు, విద్యా--ఉపాధి అవకాశాలు, వైద్య సేవలు, యూడిఐడి కార్డులు తదితర అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రోజు వాహనాలు పొందుతున్న ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆకాంక్షించారు.

**“ దివ్యాంగుల అభివృద్ధి అంటే సమాజ అభివృద్ధి..**

దివ్యాంగుల సాధికారత అంటే రాష్ట్ర సాధికారత” అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా యంత్రాంగానికి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులకు మరియు సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. శింగనమల నియోజకవర్గంలో రిట్రోఫిటెడ్ త్రిచక్ర వాహనాలు పొందుతున్న ప్రతి దివ్యాంగ సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ

-మొదటిపేజీ తరువాయి

మార్చబోతున్నాం. రాష్ట్రానికి ఏది కావాలని కోరినా అన్నింటికీ నిర్మలా సీతారామన్ డబ్బులు ఇస్తున్నారు. విశాఖ ఉక్కుకు డబ్బులిచ్చి నిలబెట్టిన వ్యక్తి నిర్మలా సీతారామన్. రాయలసీమ కరువు సీమ కాదు.. సిరుల సీమ అనంత్ అంబానీ పారిశ్రామికవేత్తనే కాదు.. ప్రకతి ప్రేమికుడు. తిరుమల శ్రీవారిపై ప్రేమతో ఎలక్ట్రిక్ బస్సులు ఇచ్చారు అని అన్నారు. రాయలసీమ పండించిన పండ్ల ఉత్పత్తులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రిలయెన్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీకి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న గాంధీజీ మాటల్ని నిజం చేస్తూ రాయలసీమలో చారిత్రక కార్యక్రమం ప్రారంభించుంటున్నాం. రైతుల ఆదాయం పెరిగి రాయలసీమ రైతులకు ప్రయోజనం కలుగుతుంది. సీమ దశాదిశా మార్చే గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ ప్రపంచానికే ఫ్రూట్ బౌల్ గా మారుతుంది. కేంద్ర సహకారంతో రూ. 40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడులు రూ. 60 వేల కోట్ల వ్యయం చేసేలా ప్రణాళికలు._ ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమలోని మొత్తం 10 జిల్లాల్లో 5,860 గ్రామాలు 201 క్లస్టర్లుగా అభివద్ధి చేస్తున్నాం. 6 లక్షల ఎకరాల్లో అదనంగా ఉద్యాన సాగు విస్తరించేలా కార్యక్రమం చేపడుతున్నాం. ప్రాథమిక రంగం వద్ధిలో ఉద్యాన రంగానిదే కీలకమైన పాత్ర. లక్షన్నర కోట్ల మేర జీవీఏ వచ్చింది. రిలయన్స్ ఈడీ అనంత్ అంబానీ వంతారా ద్వారా జంతుప్రేమికుడిగా సేవలు అందిస్తున్నారు. తిరుమల శ్రీవారిపై భక్తితో ఈవీ బస్సులు కూడా అనంత్ అంబానీ సమకూర్చారు. సీడ్ టు షిప్మెంట్ సహా అగ్రిటెక్ లాజిస్టెక్స్, అగ్రి ఇన్ ఫ్రా లాంటి విధానాల ద్వారా రైతులకు సహకారం అందిస్తాం అని సీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక ఉద్యమంగా స్వచ్ఛథాన్

-మొదటిపేజీ తరువాయి

సంవత్సరంలోకి అడుగుపెట్టి, స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్, స్వచ్ఛమైన రాష్ట్రం వంటి అంశాలతో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. పరిశుభ్రత, బాధ్యతాయుతమైన పౌరసత్వంపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఇది ఒక కీలక ముందడుగుగా నిలిచింది. గాంధీ జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం, పరుగు (రన్నింగ్) అనే శక్తివంతమైన మాధ్యమం ద్వారా విజయవాడ వీధుల్లోకి 'స్వచ్ఛత' సందేశాన్ని తీసుకు వెళ్లింది. 'స్వచ్ఛథాన్' అంటే పరిశుభ్రత కోసం పరుగు అనే ఈ భావనకు దేశవ్యాప్తంగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ స్వచ్ఛథాన్ విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమై, విజయవాడలోని ప్రముఖ ప్రాంతాల మీదగా సాగింది. ఎంపీ కేశినేని శివనాథ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన,పట్టణాభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎస్. సురేష్ కుమార్, కార్పోరేషన్ ఎండీ సునీల్ కుమార్ రెడ్డి,

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కు ధన్యవాదములు తెలిపిన దారపనేని, చెనికల



**కనిగిరి అక్టోబర్ 2 అంకుశం న్యూస్** కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, అభివృద్ధి ప్రధాత, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న డైనమిక్ లీడర్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పోతవరం తెలుగుదేశం పార్టీ నాయకులు చెనికల చిన్న మాల కొండయ్య శుక్రవారం ధన్యవాదములు తెలిపారు. సుదీర్ఘకాలంగా నిరుపయోగంగా ఉన్న పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడమే కాకుండా రెండు రోజుల క్రితం శంకుస్థాపన చేసిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభించారని, తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ ప్రజలు జీవితకాలం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కి రుణపడి ఉంటామని, అంతే కాకుండా త్వరలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తూర్పు కోడిగుడ్లపాడు ఎంపీటీసీ, మరియు సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కు కానుకగా ఇస్తామని తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్, జంగాలపల్లి టిడిపి నాయకులు మానం మల్లికార్జున యాదవ్, పోతవరం టిడిపి నాయకులు మిరియం సుబ్బరాయుడు, మిరియం గురువయ్య, గడిపూటి వెంకటేశ్వరరావు, తిరివీధి చంద్ర,తిరివీధి హజరత్, తదితర తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కు ధన్యవాదములు తెలిపారు.

## అనంతపురం పట్టణం లో బాలుర క్రికెట్ సెలక్షన్స్ అక్టోబర్ 4 న ప్రారంభం

**ఆసక్తి గల చిన్నారులు యువ క్రికెటర్లు పాల్గొనండి**




**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 2** అనంతపురం జిల్లాలోని అనంతపురం పట్టణం లో =ఋ మైదానం నందు బాలుర యువ క్రికెట్ సెలక్షన్స్ అక్టోబర్ 4 తారీఖున ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది బాలుర క్రికెట్అండర్ 15 అండర్ 18 రెండు గ్రూపులుగా సెలక్షన్లు జరుగును రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ =ఋ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని ప్రతిభ ఉన్న గ్రామీణ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమం తీసుకోవడం జరిగింది ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ పేరుతో జిల్లా వ్యాప్తంగా చిన్నారులు బాలుర క్రికెట్ సెలక్షన్లు నిర్వహించడం జరుగుతున్నది ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి పర్యవేక్షణలో జరుగుతుంది ఇందులో సెలక్షన్ కమిటీ సభ్యులు సాయి కార్తీక్ రావు, షాకీర్ విజయరాజు ప్రవీణ్ కోఆర్డినేటర్ గ్రాస్ రూట్ లెవెల్ ఆర్డిటి ప్రతినిధి తదితరులు పాల్గొని పర్యవేక్షించి ఎంపిక చేస్తారు అని డైరెక్టర్ సాయి కృష్ణ తెలిపారు అనంతపురం నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాల్లో పట్టణము మండలము ఇతర చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్నారులు బాలుర క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్నటువంటి వాళ్లు స్కూళ్లు కాలేజీలు ఇతర సంస్థల్లో ఆడుతున్న యువ బాలుర క్రికెటర్లందరూ ఈ ఎంపికలో పాల్గొనవచ్చును 15 సంవత్సరాల లోపు ఉన్న యువ క్రికెటర్లు 18 సంవత్సరాలు లోపు ఉన్న యువ క్రికెటర్లు ఈ ఎంపికలో పాల్గొనవచ్చును ఎంపికలో పాల్గొనాలని ఆసక్తి గలవారువైట్ డ్రెస్సు షూస్ యూనిఫామ్ తో తప్పకుండా రావాలి సొంత క్రికెట్ కిట్టు తో హాజరు కావలసి ఉంటుంది ఆసక్తి గల వారు సెలక్షన్లు జరిగే ప్రాంతంలోనేరుగా మైదానంకు వచ్చి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చును సాయి కృష్ణ డైరెక్టర్=ఋ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ తెలిపారుజిల్లావ్యాప్తంగా ఉన్న అనంతపురం నగరం చుట్టుపక్కల ఉన్న చిన్నారి యువ క్రికెటర్లు అందరూ ఈ ఎంపికలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ సాయి కృష్ణ విజ్ఞప్తి చేశారు

## ఉపాధి కూలీలకు 125 రోజుల పని పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్




**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 2** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబిజి రాంజీ పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి కనీసం 125 రోజుల పని కల్పిస్తామని పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఎంపీడీవో బి విజయలక్ష్మి ఆదేశాల మేరకు మండలంలోని 16 పంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహించారు. కూలీలకు సమయానికి కూలి డబ్బులు చెల్లిస్తామని పనుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గ్రామంలో దాదాపు రూ. 10.71కోట్ల విలువైన ఉపాధి పనులను గుర్తిస్తామన్నారు మౌలిక వసతులకు సంబంధించిన పనులను అధికార బృందం పరిశీలించి ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శమంతకమణి, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు




**అంకుశం న్యూస్ మడకశిర అక్టోబర్ 02** గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయా ఆల్ సేల్స్ కో కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని గాంధీజీ విగ్రహానికి లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరుపుకొన్నారు. మడకశిర మండలం ఆమిదాల గొందిలో శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో శుక్రవారం విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా అనాధ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వృద్ధులకు ఖాదీ వస్త్రాలను వితరణ చేసారు. ఈ కార్యక్రమం బిజెపి రాష్ట్ర నాయకులు సింగల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిజెపి జాతీయ ఆల్ సెల్ కో కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు విష్ణువర్ధన్ రెడ్డి గత 30 సంవత్సరాలుగా అకుంఠిత దీక్షతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీని పురోగతివైపు తీసుకెళ్తూ యువకులకు ఆదర్శంగా విష్ణువర్ధన్ రెడ్డి నిలుస్తునరన్నారు. ఆయన ను ఆదర్శంగా తీసుకుని కష్టపడి పార్టీని మరింత ప్రజలచేరువకు తీసుకుపోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ హనుమంతప్ప సీనియర్ నాయకుడు దొడ్డ రంగయ్య గౌడ్ చిన్ని మండల అధ్యక్షులు రోల్ల బద్రి నాయక్ ఆకలి విక్టోరియా రాణి మడకశిర రూరల్ రాందాస్ రావు మడకశిర పట్టణ అధ్యక్షులు జయరాం మాజీ టీచర్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ హేమావతి రాజు గుడిబండ కరేగౌడ్ రోళ్ళ పట్టాభి జయరాం నాయక్ ఆగలి రవీంద్ర బీర్ నల్లి హనుమంత రాజు నారాయణప్ప నరసింహప్ప హనుమంత గౌడ్ చీపులేటి నాగరాజు ప సీనియర్ నాయకులు చిదానంద ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ పట్టణ ఉపాధ్యక్షులు బాందాస్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప చీపులేటి నారాయణప్ప పెన్నప్ప పాతలింగ శివరాం రెడ్డి తిప్పన్న తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్ ముద్దు

సిఇసి జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్

మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట సిపిఐ నిరసన



అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్ అక్టోబర్:02:ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్ ముద్దు అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సిఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరిస్తూ నడుసుకుంటున్న ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం అడ్డదిడ్డంగా వ్యవహరిస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా నడుసుకోవాలని చూసిస్తుందని ఇలాంటి దుచ్చర్యలను సహించేది లేదన్నారు.మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక నియంతృత్వ విధానాలను ప్రతిఘటిద్దామని పార్టీ శ్రేణులకు సూచించారు.దేశానికి రాజ్యాంగమే అత్యున్నతమైనదని,బిజెపి ప్రభుత్వం మాత్రం రాజ్యాంగ విలువను వక్రీకరణ చేయడాన్ని తిప్పి కొడతామని హెచ్చరించారు.సిఈసి ఎన్నిక ప్రధానమంత్రి తో పాటు ప్రతిపక్ష నేత,సుప్రీంకోర్టు జడ్జితో కలిపి ఎన్నుకునే విధంగా యధావిధిగా జరిగేలా 2023 సం”తెచ్చిన జీవోను రద్దు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కదిరప్ప,చలపతి నాయుడు,సీపీఐ పట్టణ కార్యదర్శి లియాకత్,సహాయ కార్యదర్శి అదెప్ప,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేంద్ర,వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు చంద్ర,వెంకట రమణ పాల్గొన్నారు.

## పోషక ఆహారంతో ఆరోగ్యమైన బాల్యం,బంగారు భవిష్యత్తు

**మోపిడిలో పోషణ మాసోత్సవ పండుగలు**



**అంకుశం న్యూస్ ఉరవకొండ అక్టోబర్ 01 :** పౌష్టిక ఆహారం వల్లనే ఆరోగ్యమైన బాల్యంతో పాటు చిన్నారులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోవడానికి సాధ్యమవుతుందని,తల్లి,బిడ్డ సురక్షితంగా ఉంటారని పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండ మండల పరిధిలోని మోపిడిలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 9వ,జాతీయ పోషణ మాసత్సవ అవగాహన కార్యక్రమం 2,3 అంగన్వాడీ సెంటర్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలోని పిల్లల తల్లులకు,గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు పోషణ మాసం కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. పోషక ఆహారం వాడకం గురించి వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, ధాన్యాలు పప్పు దినుసులు, పండ్లు,పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా తల్లి బిడ్డ సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు, కూరగాయలు పండ్లు, ప్రతి కుటుంబంలోని ఇంటిలో వండిన పిండి పదార్థాలు తినాలని సూచించారు. 0.6 సంవత్సరపు పిల్లలు, గర్భవతులు, బాలింతలు ఆకుకూరలు బాగా తీసుకోవాలన్నారు. తల్లుల పిల్లల పోషణ ఆహారంలో వైవిధ్యం ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తదితర వాటిపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. అంగన్వాడి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం మరియు సరైన ఆరోగ్య రక్షణ కోసం ఈ కార్యక్రమంను కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పౌష్టిక ఆహారం, ఆరోగ్యం, బాలల వికాసం, సమాజ భాగస్వామ్యంతో మన అంగన్వాడి - మన బాధ్యత అనే నినాదంతో కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, వంటల పోటీలు పౌష్టికి ఆహార ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉమాదేవి,సువర్ణ,హెల్పర్లు అంజలి,దివ్యశ్రీ,ఆశా వర్కర్లు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

మహాత్ముడి ఆశయాలే దేశ ప్రగతికి మార్గదర్శకాలు

సత్యం, అహింస సిద్ధాంతాలతో ప్రపంచానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 02:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురంలో గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని కుమ్మరవీధి, మున్సిపల్ కార్యాలయం వద్దఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి మంత్రి సుభాష్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ ఏ వి ఆర్ ఆర్ రాజులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చల్లావారి వీధిలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. తర్వాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి, అలాగే కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ కేవలం భారతదేశానికే కాకుండా ప్రపంచానికి సత్యం, అహింస, శాంతి సందేశాలను అందించిన మహోన్నత వ్యక్తని స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గమే భారతదేశ అభ్యున్నతికి బాటలు వేసిందని ప్రజల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం, గ్రామ స్వరాజ్య సాధన కోసం గాంధీజీ జీవితాంతం కృషి చేశారని దేశ ప్రజలలో జాతీయ చైతన్యం నింపి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచిన మహనీయుడు గాంధీజీ అని నేటి యువత మహాత్మా గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తేనే గాంధీజీకి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, కూటమి పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గాంధీజీచిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 02:** గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస అనే మార్గాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ అందించిన సేవలను, ఆయన ఆలోచనలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని సాకారం చేయడానికి అందరూ సమైక్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వారాకుమారి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కొండేటి భీమేష్, మాజీ ఎంపీటీసీ ఏడుకొండలు, సత్తి గంగిరెడ్డి, మల్లిడి బుల్లి వెంకటరెడ్డి, గోపి, ఇబ్రహీం, సునీల్, రవి, కానూరి కృష్ణ, సత్తి శ్రీనివాస్ రెడ్డి, నాయిబ్ రసూల్, రామకృష్ణారెడ్డి, మండా శ్రీను, వీరయ్య కాపు, చింత రామారావు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వెలమ సంక్షేమ సంఘం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 02:** కీలపర్తి రాములు అనే వ్యక్తి భార్య రామ తులసికి అనారోగ్య కారణగా హాస్పటల్ లో ఉండగా అక్కడ చికిత్స చేయించుకొనుటకు ఆర్థిక స్తోమత లేక ఆర్థిక సహాయం కోసం శ్రీ బ్రహ్మ నాయుడు వెలమ సంక్షేమ సంఘం సభ్యులను సాయం కోరగా ఆర్థిక స్తోమత లేని ఆ కుటుంబ సభ్యులకు సహాయం చేయాలని నిర్ణయం తీసుకోనీ ఆమె ఆరోగ్య, కుటుంబ పరిస్థితులు తెలుసుకొని వారికి 25,000/- రూపాయలు ఆర్థిక సాయం పెద్దలు సమక్షంలో ఆ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈకార్యక్రమంలో అనపర్తి, మండపేట నియోజకవర్గాలకు సంబంధించి శ్రీ బ్రహ్మ నాయుడు వెలమ సంక్షేమ సంఘం సభ్యులు రెడ్డి శ్రీనివాస్, నౌడు వెంకటరమణ,కొల్లు రాంబాబు, కామర్షి దుర్గ, వాసిరెడ్డి వాసు, గొర్రిపోటి శ్రీనివాసు, యాసరపు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ లచ్చిరెడ్డి సత్యనారాయణ, ఇంకా మరికొందరు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా.. మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం



**అంకుశం న్యూస్ మడకశిర అక్టోబర్.02** మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్. రాజు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## 29,30వ వార్డుల ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం మార్చిలోగా టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తాం ఎమ్మెల్యే**




**అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:2:** కదిరి పట్టణంలోని 29,30వ వార్డుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో కదిరి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులకు చెందిన ప్రజల నుంచి వినతులను స్వీకరించి,వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమం,అభివృద్ధి అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అనధికార లేఅవుట్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మున్సిపాలిటీ అనుమతి పొందిన లేఅవుట్లలోనే ప్లాట్లు కొనుగోలు చేయాలని సూచించారు. అనుమతులు లేని లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేయడం వల్ల భవిష్యత్తులో రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు వంటి మౌలిక సదుపాయాల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఆమోదిత లేఅవుట్లలో ప్రణాళికాబద్ధమైన పట్టణ అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు. ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలు మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. గతంలో టిడ్కో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొని,డీడీలు చెల్లించి,ఇప్పటికీ బ్యాంకులకు వాయిదాలు చెల్లిస్తున్న లబ్ధిదారులకు కూడా శుభవార్త అందించారు. అర్హులైన లబ్ధిదారులకు 2027 మార్చి నెలాఖరులోగా టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా,ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు,29,30వ వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## పల్లెపండుగ 3.ా సందర్భంగా సీసీ రోడ్లు, డ్రైయిన్,బ్రిడ్జి నిర్మాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 02:** బిక్కవోలు మండలం కొమరిపాలెంలో “పల్లె పండుగ 3.ా” సందర్భంగా 80 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైయిన్ , బ్రిడ్జి నిర్మాణాలను ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి, అనపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, బిక్కవోలు మండలం కూటమి నాయకులు, కొమరిపాలెం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో స్వచ్ఛతకు శ్రీకారం




**పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది.. గాంధీజీ ఆశయాల సాధనకు మంత్రి పిలుపు....**

**అంకుశం న్యూస్ ధర్మవరం, అక్టోబరు 2:--** మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా స్వీకరించి, ధర్మవరాన్ని స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ధర్మవరం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా 2026 కార్యక్రమంలో ఇంటి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకునే సామాజిక బాధ్యతను స్వీకరించాల్సిన అవసరం లిలిపారిశుధ్య కార్మికుల సేవలకు మంత్రి అభినందనలు... పజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సేవలను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఎండ, వానను లెక్కచేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సేవలందిస్తున్న వారి కృషిని గుర్తిస్తూ కార్యక్రమం అనంతరం పారిశుధ్య కార్మికులను ఆయన సన్మానం చేశారు ధర్మవరం పట్టణంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. మున్సిపల్ సిబ్బంది సూచించిన ప్రదేశాల్లోనే చెత్తను వేయడంతో పాటు, తడి, పొడి చెత్తను వేరు చేయడం వంటి అలవాట్లను ప్రతి కుటుంబం పాటించాలని కోరారు. పరిసరాల్లో పారిశుద్ధ్యానికి సంబంధించిన ఏవైనా సమస్యలు, లోటుపాట్లు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

**స్వచ్ఛ ధర్మవరం కోసం అందరి భాగస్వామ్యం అవసరం...**

ధర్మవరం పట్టణాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ లక్ష్యం కేవలం ప్రభుత్వ యంత్రాంగం కృషితోనే సాధ్యం కాదని, పట్టణంలోని ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు, యువత, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సంస్థలు, వివిధ వర్గాల ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే లక్ష్యం సాకారం...**

స్వచ్ఛ ధర్మవరం నిర్మాణంలో భాగంగా రాజకీయ పార్టీల కార్యకర్తలు, సామాజిక సంస్థలు, యువత, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే భావనను బలంగా తీసుకెళ్లాలని సూచించారు. సమష్టి కృషితోనే ధర్మవరాన్ని స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని సాకారం చేసుకోవచ్చని పేర్కొన్నారు. లిగాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుధ్య కార్మికుల సేవలను గౌరవించడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ధర్మవరం పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దే దిశగా సమష్టి కృషికి శ్రీకారం చుట్టడం వంటి సందేశాన్ని మంత్రి ప్రజల్లోకి తీసుకెళ్లారు.... ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, స్థానిక బిజెపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ లోరాణించి జాతీయస్థాయికి ఎదగాలి



కదిరి అనంతపురం జిల్లాలోని ఒక క్రికెట్ కేంద్రం

క్రికెట్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి -

మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్ టి టి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ రఘురామ్, ఆర్‌డిటి ప్రాంతీయ సంచాలకులు






**అంకుశం న్యూస్ కదిరి, అక్టోబర్ 2 -** రాబోవు రోజుల్లో క్రికెట్లో రాణించి జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి రంజీ క్రీడాకారులు కావాలన్నదే ఆర్డిటి లక్ష్యం అని అందుకోసం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదనిఅనంతపురం జిల్లాలోని ఉత్తమ క్రీడాకారులకు కదిరి ప్రసిద్ధి చెందింది. అని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారుఆర్‌డిటి ఆధ్వర్యంలో కదిరి డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారంప్రతిభాన్వేషణ ఎంపికలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి ఆర్‌డి రఘురామ్, ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, సెలెక్టర్లు సాయి కార్తీక్ రావు, విజయ్, ప్రశాంత్ రెడ్డి మరియు షకీర్, ఆర్‌డిటి గ్రాస్‌రూట్స్ కోఆర్డినేటర్ కె. ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఆర్‌డిటి ఈ నూతన చొరవ తీసుకుందని, ప్రతిభాన్వేషణ కోసం కదిరి క్రీడాకారులు సమావేశమవడం ఆనందంగా ఉందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి కోచింగ్ శిబిరాలకు పంపుతున్నామని తెలిపారు. కదిరికి ఎంతో మంది రంజీ ట్రోఫీ ఆటగాళ్లు అందారని, టాలెంట్ హంట్ ఎంపికల ద్వారా ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తిస్తున్నామని, గ్రామీణ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు సరైన క్రికెట్ సౌకర్యాలను వినియోగించుకునేలా చూడటానికి మాజీ భారత, ఆంధ్ర ఆటగాళ్లతో కలిసి చీజూా, రాష్ట్ర జట్ల శిబిరాల వంటి శిబిరాలను నిర్వహించాలనుకుంటున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించి, వారికి మరింత శిక్షణ ఇవ్వడమే మోంచో ఫెర్రర్ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖవీజూా కోశాధికారి ముబారక్, సీనియర్లు నాగరాజ్, అనిల్, దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 90 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు.

# ఖైదీలు సత్ప్రవర్తన కలిగి జనజీవన స్రవంతిలో కలవాలి




**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 2** జైలు జీవితం గడుపుతున్న ఖైదీలు సత్ప్రవర్తన కలిగి తిరిగి జనజీవన స్రవంతిలో కలవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీజీ 157 వ జయంతి సందర్భంగ అనంతపురం జిల్లా సెంట్రల్ జైల్ నందు ఏర్పాటు చేసిన ఖైదీల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలకు మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఖైదీలందరూ సత్ప్రవర్తన కలిగి త్వరగా జైలు జీవితం నుంచి జనజీవన స్రవంతిలో కలిసేందుకు కృషి చేయాలన్నారు. ఇక్కడ జరిగే లైవ్లీ హుడ్ యాక్టివిటీస్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత తన కాళ్ళ మీద తాము నిలబడి స్వయంగా జీవితం గడిపే ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం తరపునుంచి చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఖైదీలు జైలు జీవితం అనంతరం బయటకు వచ్చిన తర్వాత పరిశ్రమలు స్థాపించుకుని ఉన్నత స్థాయికి వెళ్లేందుకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మహాత్మా గాంధీ గారు జైలు జీవితం గడిపే సమయంలో ఎన్నో పుస్తకాలు చదివి అపారమైన జ్ఞానాన్ని పొందడం జరిగిందని అదే విధంగా ఖైదీలు అందరూ ఇక్కడ ఉన్న లైబ్రరీలో మంచి పుస్తకాలు చదివి ఉన్నతమైన పౌరులుగా ఎదగాలన్నారు. ఖైదీలకు జిల్లా పోలీసు యంత్రాంగం ద్వారా కావలసిన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ద్వారా ఖైదీలు ఉచిత న్యాయం పొందవచ్చునని ఈ అవకాశాన్ని పేద ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జైలు అధికారులు ఖైదీల నేర ప్రవృత్తి వదిలి పరివర్తన చెంది సత్ప్రవర్తనతో తిరిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే విధంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఖైదీలు పోలీస్ అధికారులు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక పాటించాలన్నారు. ఖైదీలు తెలిసి తెలియక చేసిన తప్పుకు కుటుంబ సభ్యులందరినీ వదిలి జైలు జీవితం గడుపుతున్నారని ఒకసారి తమ కుటుంబ సభ్యులను గుర్తుచేసుకొని బయటికి వచ్చిన తర్వాత సమాజంలో మంచి ప్రవర్తనతో ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి జీవించాలని కోరుకుంటున్నానన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాజశేఖర్, మాట్లాడుతూ... జిల్లాలో లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ద్వారా ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతోందన్నారు. ఇక్కడ ఉన్న ఖైదీలు ఉచిత న్యాయ సేవలు పొందేందుకు పోలీస్ అధికారుల ద్వారా తమను సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమానికి ముందు గౌరవ అతిథులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఇలియాస్ భాష, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాజశేఖర్, డిడిఎంకే అనురాధ, జిల్లా జైలు సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, జైలు అధికారులు, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి ల రిజర్వేషన్ల పైన చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగ సవరణ చేసి 9 షెడ్యూల్ లో చేర్చండి!

ఇలాంటి డ్రామా లు కట్టిపెట్టాలి,

స్థానిక సంస్థ ల తో పాటు చట్టసభ లలో దీజ లకు 44% రిజర్వేషన్లను అమలు చేయాలి!

పోతుల నాగరాజు డిమాండ్!



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 2** దేశంలో 1953 నుంచి దీజ లపై కుట్రలు చేస్తున్నారు. ఈ కుట్రలలో అన్ని రాజకీయ పార్టీలకు భాగస్వామ్యం ఉంది. 1953 లో ఏర్పాటు అయినా కాకా కాలేల్కర్ కమిటీ ఏర్పాటు మొదలు ఇప్పటి హన్సరాజ్ గంగారామ్ అహిర్ కమిటీ వరకు కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తా ఉంది. ఏ పార్టీ అధికారంలో ఉన్న కూడా ఇలాగే జరుగుతుంది. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మురళీధర్ రావు కమిషన్ నుంచి ఇప్పటి రాజీవ్ రంజన్ మిశ్రా వరకు ఇలా ఎందుకు జరుగుతుంది. దేశం లో 56% దీజ లకు అన్ని రంగాలలో వివక్ష జరుగుతుంది. మరి ప్రతి రాజకీయ పార్టీ ఓట్ల కోసం దీజ ల జపం చేస్తా, వారికీ అవకాశాలు ఇవ్వడానికి మాత్రం డ్రామాలు ఆడుతున్నారని చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పోతుల నాగరాజు డిమాండ్ చేశారు ఇందులో న్యాయ స్థానాలు కూడా ప్రధాన పాత్ర పోషించాయి. ఎందుకంటే అక్కడ రాజ్యం ఏలుతుంది కూడా ఎవరు అనేది జగమెరిగిన సత్యం. నిజంగా దీజ లకు చట్టసభ లలో రిజర్వేషన్ ఇవ్వాలి అనేది గత నాలుగు దశబ్దాలుగా దేశంలో మండల్ కమిషన్ నివేదిక అమలు నుంచి జరుగుతుంది. కానీ ఇంతవరకు శూన్యం, అందుకే ఆంధ్రప్రదేశ్ లోను, తెలంగాణ లోను వారు దోపిడి కులాల రాజకీయ నాటకము కోసం ఒక్కోసారి ఒక్కొక్క వినాదం ఇస్తా మోసం చేస్తున్నారు. ఈ మోసం లో ప్రధాన పాత్ర దీజీూ, తెలుగు దేశం, కాంగ్రెస్, వైస్సార్సీపీ, దీ=ూ, ల పాత్ర ఎక్కువ ఉంది. వీరికి దీజ లు పల్లకి మోయడం కావాలి, దీజ లను పల్లకిలో కూర్చొనే అవకాశం మాత్రం ఇవ్వరు. ఇది వాస్తవం. దీజ లు ఈ వాస్తవం ను గుర్తించి బహుజన వాదం తోనూ, ద్రావిడ సిద్ధాంతం తోనూ పని చేస్తున్న పార్టీ లను తెలుగు రాష్ట్రము లలో బల పరచి దోపిడి కులాలు ఆడుతున్నా కుట్ర రాజకీయాలను సమాధి చేయాలని డాక్టర్ పోతుల నాగరాజు దీజ ప్రజలకు పిలుపు నిస్తూ, దేశ వ్యాప్తంగా దీజ లకు చట్ట సభ లలోను, విద్యా, ఉద్యోగాలలో, స్థానిక సంస్థ లలోను, న్యాయవ్యవస్థ లోను, కార్పొరేట్ సంస్థ లలోను 44%రిజర్వేషన్ కోసం రాజ్యాంగ సవరణ ద్వారా 9 వ షెడ్యూల్ చేర్చి, న్యాయ పరమైన అడ్డంకులు కూడా లేకుండా దీజ లకు రాజ్యాంగ బద్దమైన, చట్ట బద్దమైన రిజర్వేషన్ల కోసం ఉద్యమం చేయాలని అప్పుడే దీజ లకు న్యాయం జరుగుతుంది అని పోతుల నాగరాజు అన్నారు

## పుట్టపర్తి సాయి ఆరామంలో ఘనంగా గాంధీజీ,జయంతి వేడుకలు



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి,అక్టోబర్,02:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని గణేష్ సర్కిల్ వద్ద ఉన్న సాయి ఆరామంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత,జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, స్థానిక శాసనసభ్యురాలు పల్లే సిందూర రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం ప్రారంభంలో నాయకులు, అధికారులు గణేష్ సర్కిల్ సమీపంలోని సాయి ఆరామంలో ఉన్న మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య పోరాటంలో అహింసా మార్గాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. “జై జవాన్ – జై కిసాన్” నినాదంతో దేశానికి నూతన ఉత్తేజాన్ని అందించిన లాల్ బహదూర్ శాస్త్రి గారి సమగ్రత, సరళత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ... గాంధీజీ కన్న కలల సాధనకు స్వచ్ఛ భారత్, గ్రామ స్వరాజ్య భావనలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... గాంధీజీ సిద్ధాంతాలను, స్వచ్ఛత సందేశాన్ని ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పల్లే సిందూర రెడ్డి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీల త్యాగాలు, ఆదర్శవంతమైన జీవితాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి, గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వైశ్య సంఘాల నాయకులు, గాంధేయవాదులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## స్వచ్ఛ ఆసుపత్రి కేటగిరీలో రాప్తాడు పీహెచ్‌సీకి జిల్లా స్థాయి అవార్డు



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 2** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఇనిషియేటివ్‌లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్‌లో రాప్తాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును కైవసం చేసుకుంది. స్వచ్ఛత, పరిశుభ్రత మరియు పరిసరాల నిర్వహణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు గాను ‘స్వచ్ఛ హాస్పిటల్’ కేటగిరీలో రాప్తాడు పీహెచ్‌సీకి ఈ విశిష్ట గుర్తింపు లభించింది. శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఓ. ఆనంద్ ల చేతుల మీదుగా రాప్తాడు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణ ఈ అవార్డును మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ... పీహెచ్‌సీ పరిధిలో నిరంతరం పారిశుధ్యం, పరిశుభ్రత పాటిస్తూ రోగులకు మెరుగైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ గుర్తింపు రావడం పీహెచ్‌సీ సిబ్బంది అందరి కృషి ఫలితమేనని పేర్కొన్నారు. ఆసుపత్రిలో స్వచ్ఛత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంల్సీ దళవాయి రమాదేవి , స్వచ్ఛ డైరెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకొని నందుకు హాస్పిటల్ సిబ్బంది అందరు డాక్టర్ కు అభినందనలు తెలిపారు.